మహాత్ముడికి సీఎం చంద్రబాబు నివాళులు

అమరావతి,ఆంధ్రప్రభ: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులర్పించారు. అహింసను పరమధర్మంగా చెప్పిన మహాత్ముడు ప్రాత:స్మరణీయుడని ఈమేరకు ట్వీట్ చేశారు. ఆయన బోధనలు నేటికీ అనుసరణీయమని అన్నారు. జాతిపితకు మరొక్కసారి ఘన నివాళి అర్పిస్తున్నానని సీఎం చంద్రబాబు ట్వీట్లో పేర్కొన్నారు.

దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు గాంధీజీ...మంత్రి లోకేష్



జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. అహింస అనే ఆయుధంతో సూర్యాస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భరతమాత దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన వ్యక్తుల్లో మహాత్మాగాంధీ ఒకరని, తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపి,దేశంపై చెరగని ముద్ర వేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషిచేద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

టీడీపీ కేంద్ర కార్యాలయంలో గాంధీజీకి నివాళులు

అహింసే పరమధర్మంగా, సత్యం, న్యాయంతో భారతావనికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు జాతిపిత అని టీడీపీ నేతలు కొనియాడారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ,గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం గామాల్లో చూడాలని, ఆయన చూపించిన మార్గంలో నడవాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గాంధీజీ ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకుడు లోకేష్ గాంధీజీ చూపిన మార్గంలో నడిచి రాష్ట్రంలోని యువత, బడుగు, బలహీన వర్గాలకు మంచి భవిష్యత్తును అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు, మండలి ఛీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, గండి బాబ్జీ, ఎన్నారై వింగ్ రాజశేఖర్, కార్యాలయ కార్యదర్శి ఏవీ రమణ, టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, టీడీపీ కార్యాలయ ఆహ్వాన కమిటి సభ్యులు పర్చూరి కృష్ణ హసన్ బాష,నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీ సిద్ధాంతాలు ఆదర్శం

అమరావతి,ఆంధ్రప్రభ: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా నివాళులు అర్పించారు. అహింసవాదంతో ఏమైనా సాధించవచ్చని దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చి చూపించిన మహనీయుడు ఆయన అని, గాంధీ సిద్ధాంతాలు, ఆయన చూపిన మార్గం నేటి యువతకు ఆదర్శనీయమని కొనియాడారు.

వైసీపీ కేంద్ర కార్యాలయంలో..

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో నేతలు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు అంకంరెడ్డి నారాయణమూర్తి, మస్తాన్ వలీ, పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, లీగల్ సెల్ ప్రెసిడెంట్ ఎం.మనోహర్ రెడ్డి, పార్టీ నాయకుడు సుదర్శన్ రెడ్డి, సోషల్ మీడియా వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డా అంజిరెడ్డి, విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్లకు 62 ఏళ్ల పదవీ విరమణ వర్తింపచేయాలి

అమరావతి,ఆంధ్రప్రభ: మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు కూడా మిగిలిన ప్రభుత్వ ఉపాధ్యాయులలాగే పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు వర్తింప చేయాలని ఎస్‌టీయు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ సాయి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి, ఎంఎస్ ఎస్టీయు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీ మోహన్ రెడ్డి, టీవీ మార్కండేయ, హనుమంతరావు ఒక ప్రకటనలో కోరారు. జీవో 23 ప్రకారం మోడల్ స్కూల్స్‌ను కమిషనర్ స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేస్తూ అందులో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లిస్తున్నందున సొసైటీ పరిధిలో లేరని తెలిపారు. జీవోలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సర్వీస్ నిబంధనలు వీరికి వర్తిస్తాయని పేర్కొన్నారు.

జాతీయ అవార్డు అందుకున్న ఐఅండ్‌పీఆర్ జేడీ

అమరావతి,ఆంధ్రప్రభ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రదర్శించిన శకటాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన ఏటికొప్పాక బొమ్మల శకటానికి కేంద్ర ప్రభుత్వం జ్యూరీ అవార్డు ప్రకటించింది. ఈ సందర్భంగా గురువారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సథ్ నుంచి రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డెరెక్టర్‌పి. కిరణ్ కుమార్, ఆర్ట్‌డిమాన్స్ట్రేటర్ జి. మధు అందుకున్నారు. మూడు దశాబ్దాల తర్వాత ఏపీ శకటానికి బహుమతి రావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

హిజ్రాల సంక్షేమ బోర్డు

• విశాఖలో దివ్యాంగుల కోసం స్టేడియం • 22 ఎకరాలు కేటాయించిన ప్రభుత్వం • ఇకపై జిల్లాకో దివ్యాంగుల శాఖ కార్యాలయం • టూరిజం, విద్యుత్, టెక్స్‌టైల్ పాలసీల్లో విభిన్న ప్రతిభావంతులకు ప్రాధాన్యం • కొత్తగా రాష్ట్రానికి 12 వృద్ధాశ్రమాలు • ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఆరు ప్రత్యేక పాఠశాలలు • పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్నాం • 'ఆంధ్రప్రభ'తో విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమశాఖ డైరెక్టర్ బి.రవిప్రకాశ్‌రెడ్డి

అమరావతి,ఆంధ్రప్రభ: హిజ్రాలను సమాజంలోకి తీసుకువచ్చే లక్ష్యంతో ప్రభుత్వం కొత్తగా ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. రవిప్రకాశ్‌రెడ్డి తెలిపారు. హిజ్రాలకు స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇచ్చి సాధారణ పౌరులుగా జనజీవన స్రవంతిలో వారిని భాగస్వాములను చేసే సంకల్పంతో తమ శాఖ కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈమేరకు బోర్డు ఏర్పాటు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపామని త్వరలోనే ఏర్పాటుచేసే అవకాశం ఉందని వివరించారు. బుధవారం ఆ శాఖ డైరెక్టర్ రవిప్రకాశ్ రెడ్డి 'ఆంధ్రప్రభ' ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు.

అవగాహన తరగతులు

ట్రాన్స్‌జెండర్లను సమాజంలో భాగం చేసే లక్ష్యంతో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి జిల్లాలో రెండు నుంచి మూడు సమావేశాలు నిర్వహిస్తున్నామని డైరెక్టర్ తెలిపారు. వైద్య, ఆరోగ్య, డీఆర్‌డీఏ, మెప్మా, హౌసింగ్ శాఖల సమన్వయంతో ఏర్పాటుచేస్తూ వారిని కూడా ప్రజా జీవనంలో భాగస్వాములను చేస్తున్నామని వివరించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 82 అవగాహన సదస్సులు నిర్వహించామని వివరించారు. అదేవిధంగా ప్రసిద్ధి చెందిన ఇనిస్టిట్యూట్స్‌లో ఇప్పటివరకు 206 మందికి టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు, డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చామని ఆయన గుర్తుచేశారు.

కొత్తగా 12 వృద్ధాశ్రమాలు

పిల్లల నిరాదరణకు గురైన పండుటాకుల సంక్షేమానికి కూడా తమ శాఖ అనేక చర్యలు చేపడుతుందని రవిప్రకాశ్ రెడ్డి తెలిపారు. ప్రతి జిల్లాలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అప్పీలేట్ ట్రిబ్యునల్స్ నిర్వహిస్తున్నామని వీటి ద్వారా వృద్ధులు వారి సమస్యలను తెలియజేయవచ్చన్నారు. వీరి కేసులను ప్రత్యేకంగా పరిశీలించి పిల్లలు నెల నెలా కొంత మొత్తం వృద్ధులకు ఇవ్వాలని ఆదేశాలు సైతం ఇస్తారన్నారు. ఇప్పటివరకు 2549 క్లైయిమ్స్ రాగా 2236 కి పరిష్కారమయ్యాయని వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో సీనియర్ సిటిజన్లకు 25 శాతం రాయితీ సౌకర్యం కొనసాగిస్తున్నామని అదేవిధంగా కొన్ని సీట్లు వారికి ప్రత్యేకంగా కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. వృద్ధుల కోసం ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 32 వృద్ధాశ్రమాలను కేటాయిస్తే రాష్ట్రానికి 12 మంజూరయ్యాయని తెలిపారు. తిరుపతి జిల్లాకు 4, వైఎస్సార్ జిల్లాకు 2, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, ఎన్టీఆర్, పల్నాడు, శ్రీసత్యసాయి జిల్లాలకు ఒక్కోటి చొప్పున కేటాయించడంతోపాటు ఒక్కో ఆశ్రమానికి కేంద్రం రూ.25 లక్షలు మంజూరు చేసిందని ఆయన వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 68 వృద్ధాశ్రమాలు ఉండగా ఒకొక్క ఆశ్రమంలో కనీసం 25 మంది ఆశ్రయం పొందుతున్నారని చెప్పారు. ఒక్కో కేంద్రానికి ప్రభుత్వం ఏటా 21 లక్షల రూపాయలు కేటాయిస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్నవి చిత్తూరు, మచిలీపట్నంలో మాత్రమే ఉన్నాయని వివరించారు.

విభిన్న ప్రతిభావంతులకు విశిష్ట సేవలు

విభిన్న ప్రతిభావంతుల్లో మనోధైర్యం పెంచేందుకు అనేక పథకాలు అమలు చేస్తున్నామని రవిప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా 21 రకాల వైకల్యాలను గుర్తించి వారికి ప్రత్యేక రాయితీలు, పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఏపీపీఎస్సీ పరీక్షల్లో పదేళ్ల వయో సడలింపు రిజర్వేషన్‌ను ప్రభుత్వం 2031 వరకు పొడిగించిందన్నారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఆరు రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్వహిస్తుందని వీటిలో మూడు బధిరులకు, మరో మూడు అంధుల కోసం నడుపుతున్నామని చెప్పారు. వీటిల్లో 452 మంది విద్య నభ్యసిస్తున్నారని ఆయన వివరించారు. వీటితోపాటు 20 హాస్టల్స్ నిర్వహిస్తున్నామని ఇందులో 16 సొంత భవనాల్లోనే ఉన్నాయని చెప్పారు. డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు, మెయింటెనెన్స్ ఫీజులు, ట్యూషన్ ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు. ఇప్పటివరకు 218 మంది విద్యార్థులకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు రూ.1.24 కోట్లు అందజేసిందని తెలిపారు. 333 మందికి ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పులన రూ. 18.81 లక్షలను ఇచ్చామన్నారు. క్రీడా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా స్పోర్ట్స్ మీట్‌లు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నామని రవిప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 13 జిల్లాలకే పరిమితమైన తమ శాఖలను త్వరలో 26 జిల్లాల్లో ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు.

సమ్మర్.. పవర్!

(మొదటిపేజీ తరువాయి)

సిద్ధం చేసే పనిలో ఉండగా, ఏపీసీసీడీసీఎల్ సీఎండీ భాస్కర్ ఆధ్వర్యంలో డిస్కం పరిధిలోని ఎస్‌ఈలందరితో టెలి కాన్ఫరెన్స్‌లు నిర్వహించి వారి సూచనలు, సలహాలను తీసుకుంటున్నారు.

విద్యుత్ కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు

ఈ వేసవిలో పట్టణాలు, నగరాలే కాకుండా పల్లెల్లో సైతం ఎటువంటి విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా సరఫరా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఇప్పటికే ఎక్కడెక్కడ ఓవర్‌లోడెడ్ ఫీడర్స్ ఉన్నాయి? వాటిపై ఒత్తిడిని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలేమిటి? 11 కేవీ, 22 కేవీ, 33 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ఆయా ప్రాంత విద్యుత్ సమస్యలకనుగుణంగా మార్పు చేయడం వంటి పనులకు విద్యుత్ శాఖాధికారులు శ్రీకారం చుట్టారు. దీనికితోడు కేంద్ర ప్రభుత్వ పథకమైన ఆర్డీ ఎస్ ఎస్ నిధులతో విద్యుత్ వైర్ల మార్పు, ఇతర పనులు చకచకగా సాగుతున్నాయి. ఓ వైపు ఆర్థిక సంవత్సరం ముగింపు, మరోవైపు వేసవి తరుముకొస్తున్న నేపథ్యంలో ఆర్డీఎస్ఎస్ పనులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ భాస్కర్ సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇప్పటికే 50 శాతం పైగా ఈ పనులు పూర్తయ్యాయని మార్చి చివరినాటికి పూర్తిస్థాయిలో చేపడతామని ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు. ఈ పనులు చేపట్టడంతో యాక్షన్ ప్లాన్ పనుల్లో మరింత పురోగతి కనిపించే అవకాశం ఉంది.

13,700 మెగావాట్ల విద్యుత్ అవసరం

రానున్న వేసవిలో ప్రజల అవసరాలు తీర్చేందుకు 13,700 మెగా వాట్ల విద్యుత్ అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. సుమారు 260 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచేదిశగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా రూపొందిస్తున్నారు. బొగ్గు కొరత, ఇతర ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని ఇటీవల జరిగిన సమీక్షలో సీఎస్ కె.విజయానంద్ విద్యుత్ శాఖాధికారులకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో వేసవిలో అవసరమైన విద్యుత్‌ను బయట సంస్థల నుంచి కొనుగోలు చేయకుండా జెన్ కో ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థల్లోనే ఉత్పత్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. యూనిట్లన్ని సక్రమంగా పనిచేసేలా చూడడంతోపాటు టెక్నికల్ సమస్యలు రాకుండా ముందుగానే ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. జెన్‌కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని ప్లాంట్లలో ఉత్పత్తి వివరాలను ఆన్‌లైన్‌లో సమీక్షిస్తూ అవసరమైన సూచనలు ఇస్తున్నారు.

5న వైసీపీ 'ఫీజు పోరు'

పోస్టర్ ఆవిష్కరించిన పార్టీ నేతలు

అమరావతి,ఆంధ్రప్రభ: విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాటమాడటం సహించబోమని వైసీపీ నేతలు స్పష్టం చేశారు. ఫీజు బకాయిలు చెల్లించేంత వరకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి నిరసనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అందుకోసం ఫిబ్రవరి 5న రాష్ట్రవ్యాప్తంగా ఫీజు పోరు పేరుతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు, అన్ని జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేస్తామని ప్రకటించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వైసీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఈ సందర్భంగా పలువురు నేతలు తెలిపారు. పిల్లలకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాడుతుందని నేతలు ప్రకటించారు.

ఏపీ వక్ఫ్‌బోర్డుకు తెలంగాణ నుంచి రావల్సిన రూ.50 కోట్ల బకాయిలు ఇప్పించండి

• ఏపీ వక్ఫ్‌బోర్డు రికార్డులను తెప్పించండి • సీఎం చంద్రబాబుకు ఏపీ వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ వినతి



అమరావతి,ఆంధ్రప్రభ: తెలంగాణ వక్ఫ్ బోర్డ్ నుంచి ఏపీ వక్ఫ్ బోర్డ్‌కు రావాల్సిన రూ.50 కోట్ల పెండింగ్ బకాయిలను ఇప్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ కోరారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్‌కు చెందిన అన్ని రికార్డులు (డిజిటల్ రికార్డులతో సహా), పత్రాలు తెలంగాణ నుంచి బదిలీ చేయలేదని, ఆస్తులను అప్పగించలేదని తెలిపారు. కోర్టు కేసులు,విజయాలకు ఆ ఫైల్స్ మెటీరియల్ అవసరమని తెలిపారు. ఏపీ వక్ఫ్ బోర్డు వద్ద రికార్డులు లేని కారణంగా చట్టపరమైన విషయాలలో కౌంటర్లు దాఖలు చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో త్వరితగతిన ఏపీ వక్ఫ్ బోర్డుకు చెందిన రికార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. ఇక అలాగే ఆదాయం లేని 1500 మసీదుల పెండింగ్ దరఖాస్తులను, మసీదులు, కాంపౌండ్ గోడలు గ్రేవ్ యార్డ్‌లు, ఈద్గాలు, అషూర్ ఖానాలు, దర్గాలు మొదలైన వాటి నిర్మాణం, మరమ్మతుల కోసం 2024-25 సంవత్సరానికి రూ.10 కోట్లు, వక్ఫ్ ఆస్తులను ఆక్రమణల నుండి రక్షించడానికి, సరైన చర్యలు తీసుకోవడానికి, అలాగే ఆస్తులకు ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డ్‌ల ఏర్పాటు, చర్యలకు రూ.50 కోట్లు, కోర్టు కేసులను వాదించడానికి చట్టపరమైన ఖర్చుల ఖర్చు కోసం రూ.5 కోట్లు మంజూరు చేయాలని కోరారు.

ప్రభుత్వ స్కూళ్లను ఇతర ప్రోగ్రాంలకు ఇవ్వొద్దు

అమరావతి,ఆంధ్రప్రభ: రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో కేవలం విద్య సంబంధమైన, ప్రభుత్వ కార్యక్రమాలు మినహా ఇతర కార్యక్రమాలేవీ నిర్వహించకూడదని విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు గురువారం జారీ చేశారు. క్రీడల కోసం సాధారణ పబ్లిక్‌కు ఉదయం 4 నుంచి 7 లోగా మాత్రమే ఆయా పాఠశాల, కళాశాలల మైదానాన్ని వినియోగించుకోవడానికి అనుమతి ఇవ్వాలని సూచించారు. ఈ నిబంధనలు పాఠశాల విద్యతో పాటు ఇంటర్మీడియట్, టెక్నికల్, హైయర్ ఎడ్యుకేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్, జూనియర్, డిగ్రీ కళాశాలతో పాటు యూనివర్శిటీలకు కూడా వర్తిస్తాయని పేర్కొన్నారు. సభలు, సమావేశాలు, శుభాకార్యాలు తదితర కార్యక్రమాల నిర్వహణకు అనుమతించవద్దని తెలిపారు.

రూ.1.19 లక్షల కోట్ల అప్పులపై చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలి

• సూపర్ సిక్స్ అన్నారు... గుండు సున్నా చేశారు • పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కడప,ఆంధ్రప్రభబ్యూరో: సూపర్ సిక్స్ అంటూ హామీలు ఇచ్చిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పెద్ద గుండు సున్నా పెట్టారని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లో రూ.1.19లక్షల కోట్లు అప్పు తెచ్చారు. ఆ సొమ్మును ఏం చేశారో చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతల సమావేశానికి హాజరయ్యేందుకు గురువారం ఆయన కడపకు వచ్చారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రాకముందు సూపర్ సిక్స్ అన్నారు...ఇప్పుడు సాధ్యం కాదు అంటున్నారు. ఇంతకు ముందు అంతర్జాతీయ ఆర్థికవేత్తలతో మాట్లాడి హామీ ఇచ్చానన్నారు. ఇప్పుడేమో సూపర్ సిక్స్ గురించి మాట్లడడం లేదు. హామీ ఇచ్చే రోజు మీకు తెలియదా? అంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. వైఎస్ జగన్ చేసేది చెప్తారు.. చెప్పింది చేస్తారు.. కానీ మాట మార్చే చంద్రబాబు రాజకీయాల్లో కొనసాగేందుకు అనర్హులని ఆయన మండిపడ్డారు. ప్రజల మనోభావాలపై చంద్రబాబు రాళ్ళు వేశారు. ఏడు నెలల్లోనే రూ.1.19 లక్షల కోట్లు అప్పు తెచ్చారు. ఆ సొమ్ము ఏ సంక్షేమానికి ఇచ్చారు.. అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు తెచ్చిన అప్పులపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మాట్లాడితే జగన్ విధ్వంసం చేశారని అంటున్నారు. పేదలను ఆదుకోవడం విధ్వంసమా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్, పురంధేశ్వరి ఆనాడు చంద్రబాబుకి వంత పాడారు. ఇలాంటి తప్పుడు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి చంద్రబాబు ప్రజల్ని మోసం చేస్తున్నారంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దుయ్యబట్టారు.

పది పరీక్షలకు అబ్జర్వర్ల నియామకం

అమరావతి,ఆంధ్రప్రభ: మార్చి 17వ తేదీ నుంచి జరుగ నున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు జిల్లాల వారీగా అబ్జర్వర్లను నియమిస్తూ పాఠశాల విద్య డైరెక్టర్ వి. విజయరామరాజు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాల విద్యలో ఆయా విభాగాలలోని డైరెక్టర్లు, జాయింట్ డైరెక్టర్లు, కార్యదర్శులు తదితర ఉన్నతాధికారులను ఆయా జిల్లాలకు అబ్జర్వర్లుగా నియమించారు. వి.ఎన్. మస్తానయ్య (శ్రీకాకుళం), తహేరా సుల్తానా (విజయనగరం, పార్వతీపురం మన్యం), డి. దేవా నందరెడ్డి (విశాఖపట్నం), బి. ప్రతాప్ రెడ్డి (అనకాపల్లి), వై. రాఘవరెడ్డి (అల్లూరి సీతారామరాజు), పి. శైలజ (ఈస్ట్ గోదావరి), ఎమ్. రామలింగయ్య (అంబేద్కర్ కోనసీమ), కె. నాగేశ్వరరావు (వెస్ట్ గోదావరి), ఎం.వి. కృష్ణారెడ్డి (ఏలూరు), ఎం. ఆర్. ప్రసన్న కుమార్ (కృష్ణా ఎన్టీఆర్), పి. పార్వతి(గుంటూరు), ఆర్.ఎస్. గంగాభవాని (బాపట్ల), ఎన్. గీత (పల్నాడు), ఎ. సుబ్బారెడ్డి (ప్రకాశం), కె. రవీంద్ర రెడ్డి (నెల్లూరు), ఆర్. నరసింహారావు (చిత్తూరు, తిరుపతి), డి. మధుసూదన రావు (వైఎస్సార్ కడప, అన్నమయ్య), వి.ఎస్. సుబ్బారావు (అనంతపురము, శ్రీ సత్యసాయి), ఎస్. అబ్రహం (కర్నూలు, నంద్యాల)లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

NELCAST LIMITED

CIN : L27109AP1982PLC003518

Regd. Office: 34, Industrial Estate, Gudur - 524 101. **Tel:** 08624 - 251266.
Fax: 08624 - 252066. **Website:** www.nelcast.com **Email:** nelcast@nelcast.com

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిట్ చేయని స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక

(₹ లక్షలలో)

క్ర.సం.	వివరాలు	స్వతంత్ర						ఏకీకృత					
		ముగిసిన 3 నెలలు			ముగిసిన అ. సం॥		ముగిసిన సం॥	ముగిసిన 3 నెలలు			ముగిసిన అ. సం॥		ముగిసిన సం॥
		31.12.2024	30.09.2024	31.12.2023	31.12.2024	31.12.2023	31.03.2024	31.12.2024	30.09.2024	31.12.2023	31.12.2024	31.12.2023	31.03.2024
		ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేసినవి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేసినవి
1	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	29706.50	33502.77	32297.46	93442.21	98200.40	128121.60	29706.50	33502.77	32297.46	93442.21	98200.40	128121.60
2	నికరలాభం / (నష్టం) (పన్నుకు ముందు మరియు సాధారణ కార్యకలాపాల నుండి)	802.38	1118.99	1388.25	2734.67	4541.01	5081.84	802.38	1118.99	1388.25	2734.67	4541.01	5081.84
3	పన్నుకు ముందు నికర లాభం / (